


బుధవారం 16 జూలై 2025 పేజీలు : 10



## మురికి నీటిని తొలగించండి..

దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలో ఉన్న కట్టెల మిషన్ రాజు ఇంటి సమీపంలో మురికి కాల్వను శుభ్రం చేయాలని ఆ ప్రాంతం వారు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మురికి కాల్వలో నీరు విపరీతంగా పేరుకొని పోవడంతో ఈగలు దోమలు వస్తున్నాయని దాని వలన దుర్వాసన వేద జల్లుతుందని ప్రజలు అంటున్నారు. ఇటీవల దేవరకద్ర మున్సిపాలిటీ జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు వీధులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించడం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం

7

# ప్రతి ప్రభుత్వ పథకం ప్రజలకు చేరాలి

### జిల్లా అభివృద్ధి కోసం సమగ్ర చర్యలు అవసరం

### కేంద్ర-రాష్ట్ర పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి

### పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా విధ్య,వైద్యం,ఉపాధి కల్పిస్తాం

### పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



**నాగర్ కర్నూల్ : జులై 15 ప్రజా జ్యోతి**

ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని,నాగర్ కర్నూల్ జిల్లాను అభివృద్ధి,సంక్షేమంతోపాటు అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలని దిశ కమిటీ చైర్మెన్,ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి,వంశీకృష్ణ,డీఎఫ్ఓ రోహిత్ గోపిడి,అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయంలతో కలిసి జిల్లా అభివృద్ధి మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ రహదారులు,ఎస్సీ కార్పొరేషన్,వివిధ సంక్షేమశాఖల రుణాలు,విద్య,వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి,బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు - మిగతా2లో



## బోరు వేసి తాగునీటి కొరత తీర్చిన మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని ఉందే కోడ్ గ్రామంలో ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో గ్రామంలో వేసిన నూతన బోరుకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మండల ఎంపిడివో శ్రీనివాస్ లు కలసి మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా గ్రామ ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి మండల నాయకులు తీసికెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే తన నిధులతో బోరు మోటర్ వేయించారు. ప్రస్తుతం ఉందేకోడు గ్రామ ప్రజలత్రాగునీరు ఇబ్బందులు తెలుసుకొని త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు

# వన మహోత్సవంలో అందరూ భాగావ్వాములు కావాలి





**-వన మహోత్సవం విజయవంతానికి సమగ్ర చర్యలు**

**-ఎంపీ డాక్టర్ మల్లు రవి**

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా మంగళవారం ఎంపీ డాక్టర్ మల్లు రవి శాసనసభ్యులు డాక్టర్.రాజేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాని,మనమంతా ఒక్కొక్క మొక్క నాటి,మన ప్రకృతిని కాపాడే యజ్ఞంలో ముందడుగు వేయాలని,పచ్చని భూమి మన భవిష్యత్తుకు భరోసా అయిన ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడు వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి,పచ్చదనాన్ని పెంపొందించేందుకు లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని,ఈ లక్ష్యాన్ని సాధించేందుకు నర్సరీల్లో అవసరమైన మొక్కలను ముందుగానే సిద్ధం చేయడం, అనువైన ప్రదేశాల్లో గుంతలు తవ్వే పనుల్లో అధికారులు,సిబ్బందిని సన్నద్ధం చేయడం వంటి చర్యలు చేపట్టామని,గత ఏడాది వన మహోత్సవ అమలులో కనిపించిన లోటును గుర్తించామని, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటే పనులు కూడా ఇప్పటికే కొనసాగుతున్నాయన్నారు. శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తించి,విధిగా మొక్కలు నాటాలని మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడటంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ నిధులను వెచ్చిస్తోందని ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, డీఈఓ రమేష్ కుమార్,కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ, ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కొండా సుస్మిత ఎంట్రీపై ఉత్కంఠ

**వరంగల్ :** కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటికల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మె?దలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# ప్రతి ప్రభుత్వ పథకం ప్రజలకు చేరాలి

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమల శాఖల అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు.ఆయాశాఖల పనితీరును సమీక్షించిన ఎమ్.పి మల్లు రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆషయాలు లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రగతిపథంలో ముందుంచాలని,అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందుండాలంటే జిల్లాలో ప్రభుత్వ పథకాలు పనులు ప్రభుత్వ ప్రణాళికలు,లక్ష్యాలు అన్నిశాఖలు సాధించి తీరాలని,కేంద్ర పథకాలు సక్రమంగా అమలు జరిగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తనకు,స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలన్నారు.బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని,వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని,విధంగా పంట రుణాలు,ప్రాధాన్యత,ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని జాతీయ, ప్రైవేటు,గ్రామీణ బ్యాంకులకు సూచించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి యూనిట్ల ఏర్పాటు వల్ల ప్రజలు ఆర్థిక అభివృద్ధితో పాటు జిల్లా ఉపాధి పథంలో ముందుంటుందని,బ్యాంక్ అధికారులు బ్యాంకులకు నిర్దేశించిన టార్గెట్‌ను రీచ్ అయ్యేలా ప్రణాళికబద్ధంగా పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని,బ్యాంకర్లు చిరు వ్యాపారులకు విరివిగా రుణాలు అందించి, పేద ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చి పేద వారిని ప్రోత్సాహించాని బ్యాంకర్లను కోరారు. విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ జిల్లాను ముందుకు నడిపించాలని,ఈ మూడు రంగాలలో అభివృద్ధి సాధించేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తేనే పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా,రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి కావలసిన ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేయాలని.ముఖ్యంగా అంతరాష్ట్రం రహదారుల నిర్మాణం కోసం మద్దిమడుగు - మాచారం బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 2017 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు అందించే రుణాల గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని, బ్యాంకర్లు ఎస్సీ కార్పొరేషన్ నిధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రజలకు జ్ఞానం,నైపుణ్యాలు లభిస్తాయని తద్వారా వారు మంచి ఉద్యోగాలు పొందడానికి,సమాజంలో రాణించడానికి విధ్య సహాయపడుతుందని,పాఠశాలలు,కళాశాలలను విస్తరించడం,ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, విద్యా విధానాన్ని సమూల మార్పుకు మరింత మెరుగుపరుస్తున్నామని,రాష్ట్రంలో విద్యారంగం పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నివారణ మరియు నాణ్యమైన చికిత్సకు చర్యలు తీసుకోవడం ద్వారా వైద్య రంగంలో అభివృద్ధికి బాటలు చేస్తున్నామని,


ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు సంక్షేమ వసతి గృహాలు,గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని,100% నమోదును చేయాలని,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని అవసరాలు ఉంటే ప్రతిపాదనలు పంపాలని,ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా చేపట్టి,కాలువల ఆధునికీకరణ,పూడిక తీత పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,అన్నిరంగాలలో సమగ్ర అభివృద్ధికి అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసే జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.

అనంతరం శాసనసభ్యులు డాక్టర్. రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమస్యలను దిశా కమిటీ దృష్టికి తీసుకొచ్చామని,ప్రజలకు మెరుగైన వసతులు సేవలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని,ఆయా నియోజకవర్గాల పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పనులు అవసరమైన ప్రతిపాదనలను వేగవంతంగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యేలు సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి వైద్యుల పనితీరును మరింత మెరుగుపరచాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైధ్యాధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజా ప్రతినిధులము కూడా ఆకస్మిక తనిఖీలు చేపడతామని,ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల పనితీరు మెరుగుపరుచుకొని,ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకాన్ని పెంచేలా పనిచేసి బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని అన్నారు.ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,దిశ సభ్యులు వంకేశ్వరం మణెమ్మ,యం.భగవంతు రెడ్డి,వి. చిన్నయ్య,మాదవత్ మోతీలాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ ప్రభుత్వ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన

**-భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న**



**ధన్వాడ, జులై 15 (ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల ఎన్నికల ముందు ప్రతి సంవత్సరంకు 12 వేల రూపాయలు అందిస్తామని ఇంతవరకు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆట కార్మికులకు జీవన ఉపాధి కొరకు యువత నిరుద్యోగులుగా ఉద్యోగాలు లేక జీవన ఉపాధి కొరకు ఆటోలను వివిధ ప్రవేట్ రుణాల ద్వారా తెచ్చుకొని జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నేటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఆటో కార్మికులకు ప్రమాదవశాత్తు 10 లక్షల బీమా పథకం అంగవైకాలానికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని అమలు చేయాలి కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలి పక్కా ఇల్లు మంజూరు చేయాలి అని వివిధ డిమాండ్లతో వినతి పత్రం మండల తాసిల్దార్ సింధుజ కు అందజేశారు. ఈ యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి అందజేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆటో డ్రైవర్లు పూజారి శ్రీరామ్. ఏం ఏ మసూద్. నీరటి ఉషనప్ప. డి రాఘవేందర్. నీరటి ఆంజనేయులు. జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

# బోరు వేసి తాగునీటి కొరత తీర్చిన మంత్రి వాకిటి శ్రీహరి

**అభినందనలు తెలిపిన ఉందే కోడ్ గ్రామస్తులు**



**నర్వ జులై 15 (ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని ఉందే కోడ్ గ్రామంలో ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో గ్రామంలో వేసిన నూతన బోరుకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మండల ఎంపిడివో శ్రీనివాస్ లు కలసి మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా గ్రామ ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి మండల నాయకులు తీసికెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే తన నిధులతో బోరు మోటర్ వేయించారు. ప్రస్తుతం ఉందేకోడు గ్రామ ప్రజలత్రాగునీరు ఇబ్బందులు తెలుసుకొని త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు మరియు మండల నాయకులు. గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప. జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి. నాయకులు వివేక వర్ధన్ రెడ్డి. కృష్ణారెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండప్ప. నాగప్ప. ఉమాపతి. జంగంరెడ్డిపల్లి రాజారెడ్డి. రవీందర్ రెడ్డి. వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు. గ్రామ పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు. ల

# లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకునే విధంగా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** ధఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో హౌజింగ్ ఏఈ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసే విధంగా ఏ. ఈ లు లబ్దిదారులుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని వారిని ఒప్పించి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలన్నారు. ఇప్పుడు మంజూరు పత్రం పొంది ఎంత చెప్పిన ఇళ్లు నిర్మించుకోవడానికి ఇష్టపడకుంటే వారి నుండి కారణాలతో సహా లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని, వారి పేర్లు రద్దు చేశాక ఇక భవిష్యత్తులోనూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదన్నారు. ఇదే విషయాన్ని లబ్ధిదారులకు సైతం వివరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక ఇబ్బందులు రాకుండా లబ్ధిదారుని తరపున ఎ. ఈ లు ఆన్లైన్ లో లాగిన్ అయి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించాలని సూచించారు. అర్హత లేనివారికి ఎవరికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉంటే వివరాలు తీసుకొని ఇవ్వాలని హౌసింగ్ పి.డి ను ఆదేశించారు. సంబంధిత వార్డు ఆఫీసర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంజూరయిన ఇళ్లను గ్రౌండింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. హౌజింగ్ విటోభ, ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.


# సమాచార హక్కు చట్టం కమిషనర్ నుంచి నారాయణపేట మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయానికి నోటీసు

**సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 15 జూలై ( ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ 11-01-2022 తారీఖు రోజున నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల గురుంచి మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ భూమికి సంబంధించిన పూర్తి వివరాల గురుంచి ,ఇలా 5 అంశాల గురించి సమాచారం కోసం దరఖాస్తు చేశాను. కానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అలాగే 07-03-2022 మొదటి అప్పీల్ చేశాను. తర్వాత మున్సిపాలిటీ నిధుల గురించి మాత్రమే కొంతమేర సమాచారం అందించారు కానీ, ఎలాంటి పూర్తి సమాచారం ఇవ్వలేదు. తర్వాత రెండవ

## మురికి నీటిని తొలగించండి..



**దేవరకద్ర జులై 15 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలో ఉన్న కట్టెల మిషన్ రాజు ఇంటి సమీపంలో మురికి కాల్వను శుభ్రం చేయాలని ఆ ప్రాంతం వారు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మురికి కాల్వలో నీరు విపరీతంగా పేరుకొని పోవడంతో ఈగలు దోమలు వస్తున్నాయని దాని వలన దుర్వాసన వేద జల్లుతుందని ప్రజలు అంటున్నారు. ఇటీవల దేవరకద్ర మున్సిపాలిటీ జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు వీధులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలను అధికారులు పాటించి అపరి శుభ్రతగా ఉన్న డ్రైనేజీ కాలువను శుభ్రం చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సాయి శృతికి మెరుగైన వైద్యం అందించాలి

**-పివైఎల్ బీరెల్లి దానయ్య**




**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 15:** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి కేజీబీవీ గురుకుల కళాశాలలో మక్తల్ మండలం భూత్పూర్ గ్రామానికి చెందిన సాయి శృతి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి కింద పడింది. అట్టి విషమం తెలుసుకొన పివైఎల్ గద్వాల జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య గద్వాల గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు,విద్యార్థికి స్పైనల్ కార్డ్ దెబ్బతిన్న తగలడంతో సర్జరీ కొరకు కోసం హైదరాబాద్ నిమ్స్ రిఫర్ చేశామని,గద్వాల జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇంద్రర తెలిపారు.

# కేజీ బీవీ ఎస్ఓ  పద్మావతిని వెంటనే సస్పెండ్ చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి ఫిర్యాదు చేసిన**

**-విద్యార్థి సంఘాల నాయకులు**



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 15**: జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలంలో ఉన్నటువంటి కేజీబీవీ లో చదువుతున్నటువంటి అమ్మాయి బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన ఎస్ఓ మీద సమగ్ర దర్యాప్తు చేసి సస్పెండ్ చెయాలి విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ,గద్వాల జిల్లాలోని అన్ని కేజీవీబీలలో ఎస్వోలు ముడుపులు తీసుకొని వాళ్లకు కావాల్సిన వాళ్లకు సీట్లుఅమ్ముకుంటున్నారు. లోకల్ వాళ్ళు ఎవరడిగినా సీట్లు లేవని చేతులెత్తేస్తున్నారు.మరి వేరే జిల్లా వాళ్లకు ఎట్లా సీట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కేటీ దొడ్డి కేజీబీవీ లో జరిగిన సంఘటన దురదృష్టకరం దీనికి అంతటి కారణం ఆ కేజీబీవీ ఎస్ఓ.ఆమె విద్యార్థులను సరిగా పట్టించుకోకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. కేజీబీవీ లలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి.వాటిని బయటకు రాకుండా అక్కడ ఉన్నటువంటి ఎస్వోలు మేనేజ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం గాని నాణ్యమైన విద్యను గాని వసతులు కల్పించ లేకుండా కప్పిపుచ్చుతున్నారు. కొన్ని కేజీబీవీలలో త్రాగడానికి ఫిల్టర్ వాటర్ కూడా లేని పరిస్థితి ఉన్నది. కేజీవీబీల పైన పరివేక్షణ చేయలేనటువంటి అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలి.ఁబిల్డింగ్ మీద నుంచి దూకి కిందపడిన అమ్మాయిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చిన సందర్భంగా అక్కడికి విద్యార్థి సంఘాలు చేరుకొని ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఎస్ ఓ అక్రమంగా తల్లిదండ్రులను బ్లాక్మెయిల్ చేసి మాకు సంబంధం లేదని వారి తల్లిదండ్రుల నుంచి లెటర్ రాయించుకోవడం దుర్మార్గం.అమ్మాయికి స్పైనల్ కార్డ్ దెబ్బతినిందని ఆర్థోపెటిక్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వెంటనే హైదరాబాద్కు రిఫర్ చేయడం వల్ల ఆమెను హైదరాబాదుకు హుటాహుటిన తరలించారు.ఆమె వైద్యమునకు అవసరమయ్యే ఖర్చులన్నీ కూడా ప్రభుత్వంమే భరించి ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించాలని విద్యార్థుల సంఘాలు డిమాండ్ చేశారు.వెంటనే మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య, యుఎస్ఎఫ్ఐ రంగస్వామి.రి

# ఎరుకల హక్కుల సాధనకై ఆగస్టు 3న,చలో హైదరాబాద్

**:రాష్ట్ర ఉపాధ్యక్షులు వలుగుమాన్ బలరాం ఎరుకల**




**గద్వాల జూలై15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి కమిటీ హాల్ లో కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఆదివాసి ఎరుకల జాతీ ప్రజలారా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఆగస్టు 3న,29వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం అని తెలిపారు.ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం,ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం 15-03- 2024 న జీవో ఎంఎస్ నెంబర్5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం.అని అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా%శీ% అన్నారు.ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారన్నారు.ఎరుకల తెగ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించాలన్నారు.ఎరుకల తెగ ప్రజలకు విద్యా, ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాము అన్నారు.ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యన్ని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చిందన్నారు.ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగస్టు 3న ఏర్పడి నేటి వరకు 29 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు.ఈ యొక్క 29 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందన్నారు.1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పల్లెకు కుర్రు పాదయాత్రను1000 కిలోమీటర్లు చేసి ఎరుకల జాతికి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగినదన్నారు.నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్
వరంగల్,మెదక్,నల్గొండ,మహబూబ్ నగర్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదస్సులు బహిరంగ సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదన్నారు.ఎరుకల తెగ ప్రజల జీవనోపాధి వృత్తులను కాపాడుకోవడానికి పోరాటం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎరుకల ప్రజలపై జరుగుతున్న అన్ని విధాల దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు. 1999 సంవత్సరంలో దేశవాళీ పందులను ప్రభుత్వం చంపివేతకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చి లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని కాపాడడం జరిగింది.గద్వాల జోగులాంబ జిల్లా కేంద్రంలో వాల్మీకి కమిటీ హాల్లో తేదీ 15.07.2025న,ఆగస్టు మూడున 29వ రాష్ట్ర ఆవిర్భావ సభను నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పలుగుమాను బలరాం ఎరుకల ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పాల్గొని ఎరుకల ప్రజల సమస్యలపై పూర్తిస్థాయి చర్చలు జరిపి జోగులాంబ గద్వాల జిల్లా నుండి వందలాదిగా తరలిరావాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాడు సమితి పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు వలుగుమాన్ ఆంజనేయులు ఎరుకల జిల్లా నాయకులువై రామ్మోహన్ ఎరుకల, చిల్మారుతు ఎల్లప్ప ఎరుకల,మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు ఎరుకల,వై నరసింహ ఎరుకల,13 మండలాల నాయకులు వై. భీమన్న వై. పరశురాములు, పెద్ద రాములు ఎరుకల, చిన్న నరసింహులు ఎరుకల, కొంకల్ సవారన్న ఎరుకల, జనార్ధన్ ఎరుకల,జంగిల్ అప్ప ఎరుకల, వెంకటేష్ ఎరుకల,మణిగిల్ల ఎరుకల, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న విద్యార్థులు, గ్రామస్తులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ అనుమతులతో ఇసుక తరలిస్తున్న టిప్పర్ల అతివేగం వల్ల రోడ్డుకు పక్కనే ఉన్నటువంటి పాఠశాలలోకి పెద్ద ఎత్తున దుమ్ము ధూళి వస్తున్నందున చిన్నారి విద్యార్థులు తీవ్ర ఇబ్బందిలో ఎదుర్కొంటున్నారని తిర్మలాపూర్ గ్రామస్తులు, చిన్నారి విద్యార్థులు తమ సమస్యను పరిష్కరించాలంటూ ఇసుక టిప్పర్లను అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం తిర్మలాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ముందు దాసర్ పల్లి గ్రామ శివారులో గల పెద్దవాగు నుండి ప్రభుత్వ అనుమతులతో తరలిస్తున్న ఇసుక టిప్పర్ల వల్ల ఇసుక దుమ్ము ధూళి విద్యార్థుల కండ్లలో ఆహారంలో పడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ పాఠశాల చిన్నారి విద్యార్థులతో కలిసి ఇసుక టిప్పర్లను నిలిపివేసి విద్యార్థులు,తిర్మలాపూర్ గ్రామస్తులు యువకులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు పక్కనే పాఠశాల ఉందని అక్కడ విద్యార్థులు ఉన్నారని కూడా గమనించకుండా ఎంత ప్రభుత్వ అనుమతులు ఉన్న ఇసుక తరలిస్తున్న టిప్పర్లు అతివేగంగా వెళ్లడం సరైనది కాదన్నారు.  టిప్పర్ల అతివేగం వల్ల వచ్చే దుమ్ము ధూళి విద్యార్థుల కండ్లలో ఆహారంలో పడడంతో పాటు రోడ్డుకు పక్కనే ఉన్న తమ పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తమ సమస్య పరిష్కారం చేయలేదని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..కేసు నమోదు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం దాసర్ పల్లి గ్రామ శివారులోని పెద్దవాగు నుండి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్,మఖ్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకుని విచారించగా దాసరి దొడ్డి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున రెండు
టాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం





- స్వయం సహాయ సంఘం మహిళలకు ఇకనుండి 10 లక్షల లోన్, ప్రమాద బీమా..
- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి చీర, పంచె తీసుకొని మీ గృహ ప్రవేశానికి వస్తా..!
- మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..!
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గంలోని ఆర్.జి. గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు అందించలేకపోయిందన్నారు. తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు రావడం జరిగిందన్నారు. ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసింది అన్నారు. వనపర్తి జిల్లాలో సైతం మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉందని త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరికైనా రానివారికి నెల రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 5 లక్షల రూపాయల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో 2 మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు నిర్వహించి వాటి ద్వారా లబ్ధి చేకూర్చడానికి పెట్రోల్ బంకులు మంజూరు చేయడం జరిగింది. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే10 లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగింది. లోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది. ఎన్నో సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురుచూస్తున్న మహిళలకు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. వనపర్తి జిల్లాలో 5350 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలియజేశారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ఇప్పుడు మంజూరైన వారందరూ వారందరూ ఇల్లు కట్టుకుంటే గృహప్రవేశానికి షారీ, పంచేతో గృహప్రవేశానికి వస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు మంజూరు కానీ వారికి మలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పెళ్లి అయిన రెండు నెలల్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లి జరిగితే తులం బంగారం, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్లు వంటి కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సైతం త్వరలోనే తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఒక కుటుంబం బాగుండాలంటే ఆ కుటుంబంలో మహిళ విద్యావంతురాలు, ఆర్థిక స్వావలంబన పొంది ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వస్తే రుణాలు ఇచ్చి ప్రోత్సహించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వ్యాపారాలు చేసేందుకు నైపుణ్య శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తే ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025- 26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 16,10,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ ఎంపీపీ కిచ్చ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తైలం శంకర్ ప్రసాద్, మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కృత్రిమ మేధస్సు విద్యను బోధించే విధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** చదువులో వెనుకబడి ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు విద్యను బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కృత్రిమ మేధస్సు విద్యా అందించేందుకు ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ఇచ్చిన కంప్యూటర్లను అన్నింటిని బాక్సుల్లోనే ఉంచకుండా బయటికి తీసి పాఠశాలలో నెలకొల్పి అందుబాటులోకి తీసుకురావాలని ఇందుకు వారం రోజుల గడువునిస్తున్నట్టు తెలిపారు. కంప్యూటర్లతో పాటు ఇంటర్నెట్ రూటర్లు పెట్టించి ఇంటర్నెట్ కనెక్షన్లు ఇప్పించి విద్యార్థులకు ఎ.ఐ బోధన ప్రారంభించాలని ఆదేశించారు. 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిలు అందరూ కళాశాలల్లో పై చదువులకు ప్రవేశాలు కల్పించే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పదవ తరగతిలో మేథామాటిక్ లో వెనుకబడిన విద్యారుల కొరకు రూపొందించిన ప్రత్యేక హ్యాండ్ బుక్ ఆధారంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక తరగతులు రెండు నెలల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా విద్యా అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, కో ఆర్డినేటర్లు మహానంది, యుగంధర్, ఏ.సి.జి. ఈ గణేష్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గూంజ్ సంస్త సహకారంతో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ.....



**నర్వ జులై 15 ( ప్రజా జ్యోతి )** నరం పేట జిల్లా నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో మంగళవారం రోజు గూంజ్ ఎన్ జి ఓ వారి సహకారంతో, వరదాస్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ చేపట్టడం జరిగింది. గుంజ్ సంస్థ ఆధ్వర్యంలో సిపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాదాపు ఒక్కొక విద్యార్థికి 1500 రూపాయల విలువైన బ్యాగులు, నోట్ బుక్స్, ఆట బొమ్మలు, పెన్సిల్ తదితర వస్తువులతో కూడిన సామాగ్రిని ఉచితంగా గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్ చౌరవతో విద్యార్థులకు గూంజ్ సమస్త సభ్యులు గద్దె గూడెం వరదాస్ చేతుల మీదగా స్కూల్ లో ఉన్న మొత్తం విద్యార్థులకు అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు విలువైన ఆట వస్తువులను, బ్యాగులను పంపిణీ చేసినందుకు గూంజ్ సమస్త వారికి మరియు వరదాస్ కు కృతజ్ఞతలు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సిహెచ్ మల్లేశ్వరి, అంగన్వాడి టీచర్ గాయత్రి దేవి, దాసరి ఆంజనేయులు, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





అమ్మవారికి మొక్కులు తీసుకుంటున్న భక్తులు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 15:** ఆషాడ మాసం రాగానే గుర్తుకు వచ్చేది పోచమ్మ బోనాలని అంటుంటారు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలలో మంగళవారం నాడు పెద్ద ఎత్తున బోనాల సందడి నెలకొంది పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పోచమ్మ అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పసిడి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారికి బోనం ఎత్తి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా 1008 శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధనోత్సవం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో అతి పురాతనమైన ఉత్తరాది మఠంలో యోగీష్ చార్యులు ఆధ్వర్యంలో శ్రీశ్రీ1008 శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధన మహోత్సవం భక్తుల హరి,నామస్మరణతో ఘనంగా జరిగింది. ఉదయం 7 గంటలకు దేవ పూజా పంచామృత అభిషేకం హరి వాయు గురువుల పారాయణం, రథోత్సవం,పశ్చిమ ముఖ్యప్రాణ భజన మండలి వారిచే హరి వాయు గురువుల గానం మధ్యాహ్నం 12 గంటలకు ప్రవచనం నైవేద్యం, హస్తోదకం,మహా మంగళారతిని వేద పండితులు నిర్వహించారు. శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధనోత్సవానికి విచ్చేసిన భక్తులు బ్రాహ్మణులు దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర జులై 15 ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్నివేళలా కృషి చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల గురకొండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, బీసీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్ల నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ చేశారు. అలాగే గద్దెగూడెం అదేవిధంగా జిను గు రాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు, అధికారంలోకి వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని (మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పెంపు)అమలు చేశామన్నారు. అదేవిధంగా రూ.500 లకే గ్యాస్? సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్‌ను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, సన్న బియ్యం ఇస్తున్నామని, త్వరలో వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ ను వేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూదని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు, అందులో భాగంగా స్వయం శక్తి మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామని... ఇందిరా మహిళా శక్తి పేరుతో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మహిళాలను లక్షాధికారులుగా, కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని ఆయన అన్నారు. గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, విద్యార్థులు ధైర్యంగా ఉండాలి



-షీ టీం ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్

-ఇంచార్జ్ సి.ఐ శంకర్

**నాగర్ కర్నూల్ : జులై 15 ప్రజా జ్యోతి** తిమ్మాజీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హ్యూమన్ ట్రాఫికింగ్,షీ టీం,పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ శంకర్ మాట్లాడుతూ నేడు మహిళలు ఉన్నత లలక్షాలను నిర్దేశించుకుంటు బావిస్యేతుపై కోటి ఆశలతో అన్ని రంగాలలోకి ప్రవేశిస్తున్నారని అదే సమయంలో ఇంటా బయట వారిపై నేరాలు పెరిగిపోతున్నాయని మహిళ సాధికారతకు కిడ్నాపింగ్ మరియు రేప్ లు,ఈవ్ టీజింగ్ అనేవి ప్రధాన అవరోధాలు అవుతున్నాయని ఇవి స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని వీటిపట్ల జాగ్రత్తగా ధైర్యంగా ఉండాలన్నారు. సమాజం లో మహిళల శరీర అకృత్యాలపై అస్లిల అసభ్యకర వాక్యాలు చేస్తూ వికృత ఆనందం పొందే వారు ఎక్కువై పోయారని,మహిళల గౌరవానికి భంగం ఉద్దేశపూర్వకంగా కలిగించే మాటలేవైన లైంగిక వేధింపుల కిందకే వస్తాయన్నారు.పని ప్రదేశాలలో, బస్సుల్లో ఇతర వాహనాల ప్రయాణాలలో ఉన్న మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, ఇలా ఎక్కడి కక్కడ పాఠశాలలో,కళాశాలలో కీచకులు తిష్ట వేసి ఆడపిల్లలను కాల్చుకు తింటున్నారని, మహిళలపై మానసికంగా కానీ శారీరకంగా కానీ దాడులకు పాల్పడితే మహిళలు ధైర్యంగా వచ్చి పిర్యాదు చేయాలని, ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని, దాడికి పాల్పడిన వారిపై కఠిన మైన చర్యలు ఉంటాయని అన్నారు.

-అపరిచిత వ్యక్తులతో మోసపోవద్దు షీ-టీమ్ ఇంచార్జ విజయలక్ష్మి సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు ఎక్కువగా సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా అపరిచిత వ్యక్తుల సంబంధాలను పెంచుకుని మోసపోతున్నారని అపరిచిత వ్యక్తుల ద్వార మోసపోవద్దని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే గురిచేస్తేషీ-టీమ్ ను సంప్రదించాలని వారి పేర్లను గొప్యంగా ఉంచబడుతాయన్నారు. కార్యక్రమంలో రమాదేవి, సభ్యుడు శేఖర్ గౌడ్, ,జి.హెచ్,ఎమ్ సత్యనారాయణ శెట్టి, షీటీమ్ భ్యులు వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడేరు కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా భగవేణి నర్సింహులు



**నాగర్ కర్నూల్ : జులై 15ప్రజా జ్యోతి** కడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బగవేణి నర్సింహ్మలు మంగళవారం సీనియర్ సివిక్స్ అధ్యాపకురాలు కళాశాల ప్రిన్సిపల్ పద్మావతమ్మ నుండి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ప్రిన్సిపల్ బగవేణి నరసింహులు మాట్లాడారు.కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కళాశాలలో అటాచ్డ్ హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఈ ప్రయత్నంలో అధ్యాపకులు,బోధన, బోధనేతర సిబ్బంది, ప్రతినిధులు, ప్రముఖులు, కుల సంఘాల నాయకులు సహకరించాలన్నారు.

# గుర్రం గుట్ట ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**మహబూబ్ నగర్ జూలై 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ పట్టణంలో, వీరన్నపేట, గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుత సంచారం చేస్తున్న నేపథ్యం లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, అటవీ, పోలీస్, మున్సిపల్ అధికారులతో కలిసి గుర్రం గట్టు గుట్ట ప్రాంతం సందర్శించి గుట్టపై కాలి నడకన ఎక్కి గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుతపులి సంచరించిన ప్రాంతం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, పోలీస్, మున్సిపల్ శాఖల నుండి టీమ్ లు ఏర్పాటు చేసి 24 7 పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పులి సంచారం విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి పులి తిరిగే ప్రదేశంలో బోను అమర్చినట్లు తెలిపారు. ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తులను చేసినట్లు తెలిపారు. సి.సి. కెమెరాల తో పాటు, డ్రోన్ కెమెరాల ద్వారా కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలు ఎటువంటి భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించినట్లు తెలిపారు గ్రామస్తులు తమ భద్రత కోసం క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. 1. ఒంటరిగా ఎక్కడికైనా వెళ్లవద్దు, ముఖ్యంగా తెల్లవారు జాము మరియు రాత్రి సమయంలో ..2. పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు పశువుల మేత కోసం వెళ్లడం, ఆటలు ఆడడం వంటివి చేయకండి. 3. ఎండుకట్టెల కోసం అడవిలోకి వెళ్లవద్దు. 4. అటవీ ప్రాంతంలో మద్యం సేవించడాన్ని పూర్తిగా నివారించండి. 5. పశువులను బలమైన కంచెలతో కూడిన షెడ్‌లలో రాత్రివేళ ఉంచండి. 6. అడవి ప్రాంతంలో ఆహార అవశేషాలు, పశువుల మృతదేహాలు పడవేయవద్దు ఇవి చిరుతలను ఆకర్షించవచ్చు. 7. చిరుతను చూసినప్పుడు పరుగెత్తవద్దు. 8. చిరుత ఎదురైతే భయపడకుండా, చేతులు పైకి ఎత్తి, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేయాలి. 9. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ఫీలు, రీల్స్ తీయడం వంటివి ప్రయత్నించవద్దు. 10. పిల్లలు మరియు వృద్ధులను ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షించండి.11. భయం చెంది అరుస్తూ పరుగెత్తకండి ఇది చిరుతను రెచ్చగొట్టవచ్చు.12. అడవి ప్రాంతాలకు లేదా పొలాల దిశకు వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లండి. 13. అరణ్య సమీప ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన నివారించండి మరుగుదొడ్లు వినియోగించండి. 14. చిరుతను తరుమే ప్రయత్నం చేయవద్దు, ఎదుర్కొనవద్దు. 15. ఏదైనా సమాచారం ఉంటే వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయండి. జిల్లా ఎస్.పి. డి. జానకి మాట్లాడుతూ: "పోలీస్ యంత్రాంగం తరఫున కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. చిరుత పులి సంచార ప్రాంతాలలో పహారా బలగాలు, డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాల ద్వారా గమనిస్తాం. ప్రజల భద్రత కోసం అదనపు బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య, తదితరులు ఉన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

-మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ : జూలై 15ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం జట్రాపోల్ లో ఈ నెల 18వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నరని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.మంగళవారం సాయంత్రం కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం జట్రాపోల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఇతర అధికారులు లతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సభ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కొల్లాపూర్ నియోజక వర్గానికి మొదటి సారి వస్తున్నారని నియోజకవర్గం పరిధిలోని మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా పర్యటన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్రాపోల్ గ్రామంలో పర్యటించే ప్రదేశాలు,హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి సభాస్థలం వద్ద అధికారులకు పలు సలహాలు సూచనలు చేసి సభా వేదిక విస్తీర్ణం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలన్నారు.150 కోట్లు ఖర్చుతో కార్పొరేట్ స్థాయి అత్యధిక హంగులతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 2500 మంది విద్యార్థులు చదువుకునేందుకు నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన పనులు,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ, వివిధ అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనున్నరని ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి గాను కొల్లాపూర్ నియోజకవర్గం లోని పెంట్లవెల్లి మండలంలోని జట్రపోల్ గ్రామంలోని సర్వేనంబర్లు 176,177లో 22 ఎకరాల భూమిలో పాఠశాల నిర్మాణాలు జరగనుందని,రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్,కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకుఎంపీ కి ఆహ్వానం ఇవ్వరా?



**దేవరకద్ర జూలై 15 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని జీనుగురాల గ్రామంలో మంగళవారం జరిగిన అంగన్వాడి భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు ఆహ్వానం ఇవ్వరా అని అధికారులను మండల బిజెపి ఉపాధ్యక్షులు ప్రవీణ్ ప్రశ్నించారు. కేవలం అధికారులు నాయకులు మాత్రమే ఎమ్మెల్యేకు ఆహ్వానం పంపడం ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన అధికారులను అడిగారు. అంగన్వాడీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము నిధులు ఇవ్వడం జరుగుతుందని అలాంటప్పుడు ఈ కార్యక్రమానికి మన పాలమూరు ఎంపీ ని ఎందుకు ఆహ్వానించలేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఈ విషయమై ఎంపీడీవోను అడగగా సమాధానం దాటవేశారు. ఇంక ముందు కూడా అలా చేయకుండా ఇప్పటినుంచి అయినా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు ఎంపీకి ఆహ్వానం అందేలా చూడాలని ఆయన కోరారు.

## ఘనంగా 1008 శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధనోత్సవం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 15 (ప్రజా జ్యోతి):** మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో అతి పురాతనమైన ఉత్తరాది మఠంలో యోగీష్ చార్యులు ఆధ్వర్యంలో శ్రీశ్రీ1008 శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధన మహోత్సవం భక్తుల హరి,నామస్మరణతో ఘనంగా జరిగింది. ఉదయం 7 గంటలకు దేవ పూజా పంచామృత అభిషేకం హరి వాయు గురువుల పారాయణం, రథోత్సవం,పశ్చిమ ముఖ్యప్రాణ భజన మండలి వారిచే హరి వాయు గురువుల గానం మధ్యాహ్నం 12 గంటలకు ప్రవచనం నైవేద్యం, హస్తోదకం, మహా మంగళారతిని వేద పండితులు నిర్వహించారు. శ్రీ జయతీర్థ గురు సార్వభౌముల ఆరాధనోత్సవానికి విచ్చేసిన భక్తులు బ్రాహ్మణులు దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే..




**దేవరకద్ర జూలై 15 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని జీనుగురాల గ్రామంలో మంగళవారము బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దర్శి ంచున్నారు. గ్రామంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవారి ని వేడుకున్నారు. భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేసి బోనాల వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# గుట్టం గుట్ట ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**మహబూబ్ నగర్ జూలై 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ పట్టణంలో, వీరన్నపేట, గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుత సంచారం చేస్తున్న నేపథ్యం లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, అటవీ, పోలీస్, మున్సిపల్ అధికారులతో కలిసి గుర్రం గట్టు గుట్ట ప్రాంతం సందర్శించి గుట్టపై కాలి నడకన ఎక్కి గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుతపులి సంచరించిన ప్రాంతం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, పోలీస్, మున్సిపల్ శాఖల నుండి టీమ్ లు ఏర్పాటు చేసి 247 పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పులి సంచారం విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి పులి తిరిగే ప్రదేశంలో బోను అమర్చినట్లు తెలిపారు. ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తులను చేసినట్లు తెలిపారు. సి.సి. కెమెరాల తో పాటు, డ్రోన్ కెమెరాల ద్వారా కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలు ఎటువంటి భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించినట్లు తెలిపారు గ్రామస్థులు తమ భద్రత కోసం క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. 1. ఒంటరిగా ఎక్కడికైనా వెళ్లవద్దు, ముఖ్యంగా తెల్లవారు జాము మరియు రాత్రి సమయంలో ..2. పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు పశువుల మేత కోసం వెళ్లడం, ఆటలు ఆడడం వంటివి చేయకండి. 3. ఎండుకట్టెల కోసం అడవిలోకి వెళ్లవద్దు. 4. అటవీ ప్రాంతంలో మద్యం సేవించడాన్ని పూర్తిగా నివారించండి. 5. పశువులను బలమైన కంచెలతో కూడిన షెడ్‌లలో రాత్రివేళ ఉంచండి. 6. అడవి ప్రాంతంలో ఆహార అవశేషాలు, పశువుల మృతదేహాలు పడవేయవద్దు ఇవి చిరుతలను ఆకర్షించవచ్చు. 7. చిరుతను చూసినప్పుడు పరుగెత్తవద్దు. 8. చిరుత ఎదురైతే భయపడకుండా, చేతులు పైకి ఎత్తి, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేయాలి. 9. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ఫీలు, రీల్స్ తీయడం వంటివి ప్రయత్నించవద్దు. 10. పిల్లలు మరియు వృద్ధులను ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షించండి. 11. భయం చెంది అరుస్తూ పరుగెత్తకండి ఇది చిరుతను రెచ్చగొట్టవచ్చు. 12. అడవి ప్రాంతాలకు లేదా పొలాల దిశకు వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లండి. 13. అరణ్య సమీప ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన నివారించండి మరుగుదొడ్లు వినియోగించండి. 14. చిరుతను తరుమే ప్రయత్నం చేయవద్దు, ఎదుర్కొనవద్దు. 15. ఏదైనా సమాచారం ఉంటే వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయండి. జిల్లా ఎస్.పి. డి. జానకి మాట్లాడుతూ: “పోలీస్ యంత్రాంగం తరపున కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. చిరుత పులి సంచార ప్రాంతాలలో పహారా బలగాలు, డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాల ద్వారా గమనిస్తాం. ప్రజల భద్రత కోసం అదనపు బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య, తదితరులు ఉన్నారు

## ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు

**తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత**

**జగిత్యాల**ప్రజాపాలన పేరుతో అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త తీసే పరిస్థితి లేదని తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు.మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత- సురేష్‌నాయకులతో కలిసి శ్రమ దానం చేశారు.. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి ఈ రోజు చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వనికి కన్ను విప్పు కలగాలని అన్నారు.అవగాహన లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల గ్రామాలు అని అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు.పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ హయాంలో నెరవేరిందని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి రోజు చెత్త సేకరణ దోమల స్ప్రే డ్రైనేజీ లు తీయడం వల్ల గ్రామాలు అద్దంలా మెరిసేవి అని అన్నారుకరోనా లని మహమ్మారిని ఎదురుకున్నాము అంటే పల్లె ప్రగతి వల్లే అని అన్నారు.రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. పెండింగ్లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు

## ప్రియుడి కోసం... భర్తను హత్య చేసిన స్వాతి

**నల్గొండ :** వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నారన్న కోపం హత్యలకు దారితీస్తున్నాయి. ఇలా కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడంతోపాటు.. బాధితుల బిడ్డలు అనాధలుగా మారుతుండడం అందరిని కలవరపెడుతోంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య.. ప్రియుడు, తమ్ముడితో కలిసి భర్తను హత్య చేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేసింది. పోలీసులు రంగంలోకి దిగడంతో భార్య చివరికి కటకటాల పాలైంది. యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తువుల స్వామి(38)కి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన స్వాతితో 2005లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పల్లెర్లలోనే ఉంటూ భువనగిరి పట్టణంలోని ఓ ట్రాక్టర్ షోరూంలో మేనేజర్ గా స్వామి పనిచేస్తున్నాడు. భార్య స్వాతి కూడా ఇదే షో రూమ్ లో పని చేస్తోంది. ఇదే సమయంలో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ కు చెందిన సాయికుమార్ తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి చేసింది. ఈ వివాహేతర సంబంధం కాపురంలో చిచ్చు పెట్టింది. కొద్దిరోజులుగా కుటుంబంలో గొడవలు కూడా జరుగుతున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించుకునేందుకు భార్య స్వాతి పథకం వేసింది.

## పేరూరులో ఘనంగా బోనాల పండుగ వేడుకలు..




**దేవరకద్ర జులై 15 ప్రజా జ్యోతి** కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో మంగళవారం ప్రజలు బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ దేవాలయం ను రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్తు దీపాలతో అలంకరణ చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి బోనపు కుండలను రంగురంగులతో అలంకరణ చేసి తలపై పెట్టుకొని మంగళ వాయిద్యము డప్పు మేళాలతో ఊరేగింపుగా దేవాలయ వద్దకు వచ్చి ఐదు ప్రదర్శనలు చేసి అమ్మవారికి ప్రత్యేకంగా పూజ చేశారు.తదుపరి అమ్మవారికి మొ క్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ చమన్, కాంగ్రెస్ నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్‌గా సత్యనారాయణ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 15ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆవిర్భవించిందని 25 ఉపాధ్యాయ సంఘాల భాగస్వామ్యంతో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దీనిని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్ తెలిపారు.ఉపాధ్యాయ జేఏసీ జిల్లా చైర్మన్ గా సత్యనారాయణ రెడ్డి, గౌరవ చైర్మన్ గా జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ జనరల్గా డాక్టర్.శ్రీధర్ శర్మ లను ఎన్నుకున్నట్లు విజయ్ కుమార్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతానికి ఉపాధ్యాయ జేఏసీ పనిచేస్తుందని జేఏసీ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి, పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకు జేఏసీ పనిచేస్తుందన్నారు. అనంతరం డిఇఓ ను కలిశారు. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయ జేఏసీ నూతన కమిటీని డిఇఓ అభినందించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు,విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు కు నూతనంగా ఏర్పడిన ఉపాధ్యాయ జేఏసీ ప్రత్యేకంగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తేనే ప్రభుత్వ ఉపాధ్యాయులకు మనుగడ ఉంటుందని డీఈఓ కార్యాలయం నుండి ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని డిఈవో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు